RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 27 పేజీలు - 04 వెల - 04/- ఆదివారం 27 అక్టోబర్ 2024

## అనంతపురం జిల్లాలో రోడ్డు ప్రమాదం..




2 లో

### ఆరుగురు మృతి...


లారీ కిందికి దూసుకెళ్లి నుజ్జునుజ్జయిన కారు

తాడిపత్రిలో ఇస్కాన్ నగర సంకీర్తన నుంచి తిరిగొస్తుండగా ఘటన

మృతుల కుటుంబాలకు అండగా ఉంటామన్న సీఎం చంద్రబాబు

బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

# టీడీపీ ఒక పొలిటికల్ యూనివర్సిటీ



## మంగళగిరిలో టీడీపీ సభ్యత్వ నమోదు ప్రారంభించిన చంద్రబాబు



- టీడీపీ సభ్యత్వ కార్డు ఉంటే సమాజంలో ఓ గౌరవం ఉంటుంది
- టీడీపీ రాకముందు తెలుగువారికి సరైన గౌరవం లేదని వ్యాఖ్యలు
- కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వైసీపీ కుట్ర
- టిడిపి పనై పోయిందన్న వారే కనుమరుగు అయ్యారు
- ఎక్కడ ఇసుక దందా జరిగినా తిరుగుబాటు చేయండి
- రాజకీయంగానే ముందుకు వెళదాం..కార్యకర్తలకు న్యాయం చేస్తా
- టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు

2లో


# పవన్ ఆదేశాలు...

## సరస్వతి పవర్ సంస్థ భూముల్లో అధికారుల సర్వే



- జగన్-షర్మిల ఆస్తుల పంపకం వ్యవహారంలో తెరపైకి సరస్వతి పవర్ సంస్థ పేరు
- ఈ సంస్థకు చెందిన భూముల్లో అటవీ భూములు ఉన్నాయని కథనాలు
- సమగ్ర నివేదిక ఇవ్వాలంటూ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలు
- కదిలిన అధికార యంత్రాంగం

అమరావతి, అక్టోబర్ 26 ఆంధ్ర ప్రగతి : జగన్-షర్మిల ఆస్తుల పంపకం వ్యవహారంలో సరస్వతి పవర్ సంస్థ పేరు తెరపైకి వచ్చింది. పల్నాడు జిల్లా దాచేపల్లి వద్ద ఈ సంస్థకు చెందిన 1,515 ఎకరాల భూముల్లో అటవీ భూములు కూడా ఉన్నాయని కథనాలు వచ్చాయి. దీనిపై రాష్ట్ర డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పందించి, సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో ఎంత మేర అటవీ భూములు ఉన్నాయో పూర్తి వివరాలు ఇవ్వాలని అధికారులను




ఆదేశించారు. పవన్ ఆదేశాల నేపథ్యంలో, నేడు అధికార యంత్రాంగం రంగంలోకి దిగింది. పల్నాడు జిల్లా దాచేపల్లి, మాచవరం మండలాల్లోని సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో అధికారులు సర్వే చేపట్టారు. దాచేపల్లి డీఆర్వో ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బంది ఈ సర్వేలో పాల్గొన్నారు. సర్వే అనంతరం అటవీశాఖ అధికారులు సమగ్ర నివేదిక రూపొందించి మంత్రి పవన్ కల్యాణ్ కు సమర్పించనున్నారు.

# ధరల నియంత్రణపై మంత్రుల కమిటీ

### ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

### మార్కెట్ ఇంటర్వెన్షన్లపై మంత్రుల కమిటీని ఏర్పాటు



అమరావతి, అక్టోబర్ 26 ఆంధ్ర ప్రగతి : ధరల నియంత్రణ, మార్కెట్ ఇంటర్వెన్షన్లపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ధరల నియంత్రణ, మార్కెట్ ఇంటర్వెన్షన్లపై మంత్రుల కమిటీని సర్కార్ ఏర్పాటు చేసింది. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో మంత్రుల కమిటీ ఏర్పాటైంది. కమిటీలో సభ్యులుగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ ఎక్స్‌ఆఫీషియో కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా ఉంటారని ప్రభుత్వం పేర్కొంది. నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు ఆకస్మికంగా ఎందుకు పెరుగుతున్నాయన్న అంశంపై అధ్యయనం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. నిత్యావసరాలు, కూరగాయల ధరల తగ్గింపునకు చేపట్టాల్సిన చర్యలపైనా సిఫార్సులు చేయాలని కమిటీకి ప్రభుత్వం సూచించింది. ఉత్పత్తి, సప్లై, డిమాండ్ , ధరలకు సంబంధించిన అంశాలు, పంటల తీరు, ఎగుమతులు, దిగుమతులపై కూడా అధ్యయనం చేయాల్సిందిగా ఆదేశించింది. **మిగతాది 2లో...**




## సుబ్బారెడ్డి... జగన్ మోచేతి నీళ్లు తాగే వ్యక్తి

: షర్మిల ఘాటు వ్యాఖ్యలు

జగన్-షర్మిల ఆస్తుల వివాదంలో సుబ్బారెడ్డి వ్యాఖ్యలు

జగన్ ఆస్తిలో షర్మిలకు భాగం ఉంటే షర్మిల కూడా జైలుకెళ్లి ఉండేదని వెల్లడి

సుబ్బారెడ్డి తన బిడ్డలు, మనవలపై ప్రమాణం చేయాలన్న షర్మిల

# విప్లవం సృష్టిద్దాం!

## ఏపీకి పెట్టుబడులతో రండి

### : ఇన్వెస్టర్లకు నారా లోకేష్ పిలుపు

- టెక్నాలజీ రంగంలో అవకాశాలు పెరిగాయి
- ఏపీలో శరవేగంగా అభివృద్ధికి అడుగులు
- ప్రతి వంద రోజుల లక్ష్యంతో పని చేస్తున్నాం
- పీ -4 విధానాలతో పేదరిక నిర్మూలనకు కృషి
- ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ మా విధానం.. తరలిరండి
- పెట్టుబడులకు పెద్ద ఎత్తున అవకాశాలు
- పారిశ్రామికవేత్తల భేటీలో మంత్రి లోకేష్






2లో

## మరోసారి హైకోర్టును ఆశ్రయించిన వైసీపీ నేత పిన్నెల్లి

### బెయిల్ షరతులు సడలింపు కోరుతూ హైకోర్టులో పిన్నెల్లి పిటిషన్

### విచారణ ఈ నెల 28వ తేదీకి వాయిదా



అమరావతి, అక్టోబర్ 26 ఆంధ్ర ప్రగతి : వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. గతంలో తనపై విధించిన బెయిల్ షరతులను సడలించాలని, విదేశాలకు వెళ్లేందుకు పాస్ పోర్టు వెనక్కి ఇప్పించాలని హైకోర్టును పిన్నెల్లి కోరారు. పిన్నెల్లి దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టు విచారణ జరిపింది. పిన్నెల్లి తరపున న్యాయవాది రామలక్ష్మణరెడ్డి వాదనలు వినిపించారు. పిటిషనర్ కుమారుడు సింగపూర్‌లో ఉన్నత విద్యకు వెళుతున్నారని, తండ్రిగా పిటిషనర్ కూడా వెళ్లాల్సి ఉందని ధర్మాసనం దృష్టికి తీసుకువెళ్లి పాస్‌పోర్టు విడుదలకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ క్రమంలో పోలీసుల తరపు న్యాయవాది ఎన్ అశ్వనీకుమార్.. కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని ధర్మాసనాన్ని కోరారు. అందుకు అంగీకరించిన హైకోర్టు .. విచారణను ఈ నెల 28వ తేదీకి వాయిదా వేసింది.

# ధరల నియంత్రణపై మంత్రుల కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

. ధరలు పెరిగినప్పుడు మార్కెట్ ఇంటర్వెన్షన్‌ను అమలు చేసేలా శాశ్వత ప్రాతిపదికన ధరల నియంత్రణ నిధిని ఏర్పాటు చేసేందుకు సూచనలు ఇవ్వాలని వెల్లడించింది. ధరల పెరుగుదల , నియంత్రణ, మార్కెట్ ఇంటర్వెన్షన్లపై అధికారుల కమిటీ ఇచ్చిన సిఫార్సులను అధ్యయనం చేయాలని సూచించింది. ఆహార పంటలు, నిత్యావసరాలకు సంబంధించి ఉత్పత్తి, సరఫరా, నిల్వలకు సంబంధించి దీర్ఘ, స్వల్పకాలిక ప్రణాళికల అమలుపైనా ప్రభుత్వం సిఫార్సులు కోరింది. ఉత్పత్తి, నిల్వల్లో ఆధునిక టెక్నాలజీ వినియోగం ద్వారా ఏడాది పొడవునా ధరల్ని నియంత్రణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. వ్యవసాయదారులు, మిల్లర్లు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ , ఆహారధాన్యాలు, పప్పు దినుసులు, వంటనూనె డీలర్లు, ఎగుమతి, దిగుమతిదార్లతో సమావేశం కావాలని ఆదేశించింది. అధ్యయనం అనంతరం తదుపరి నిర్ణయం కోసం సమగ్ర నివేదిక సమర్పించాలని మంత్రుల కమిటీకి ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.వినియోగదారులకు అందుబాటు ధరల్లో నిత్యావసరాలు, కూరగాయలు లభించేలా తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వాలని తెలిపింది. ధరలు నియంత్రణలోకి తెచ్చేందుకు అవసరమైన యంత్రాంగం రూపకల్పనకు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు వీలుగా ఈ అంశాలపై ఓ డేటా బేస్‌ను ఏర్పాటు చేయాలని ఆర్డర్స్ వేసింది

# అనంతపురం జిల్లాలో రోడ్డు ప్రమాదం...

అనంతపురం అక్టోబర్ 26 ఆంధ్ర ప్రగతి :

అనంతపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. శింగనమల మండలం నాయనపల్లి క్రాస్ వద్ద లారీని కారు ఢీకొన్న ఘటనలో ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. వేగంగా ప్రయాణిస్తున్న కారు లారీ కిందికి దూసుకెళ్లడంతో ఈ ప్రమాదం జరిగింది. కారు నుజ్జునుజ్జు అయింది. మృతులు అనంతపురం ఇస్కాన్ ప్రార్థన మందిరం భక్తులుగా గుర్తించారు. వారు తాడిపత్రి నగర సంకీర్తన కార్యక్రమంలో పాల్గొని తిరిగి వస్తుండగా, ఈ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కాగా, అనంతపురం జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగి ఆరుగురు మృతి చెందిన ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ప్రారంభం.!

## -లక్ష రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని పొందిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 26: నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. టీడీపీ కేంద్ర కార్యాలయం లో పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి మొదటి సభ్యత్వాన్ని తీసుకోవడం జరిగిందని అందులో భాగంగానే ఈరోజు నంద్యాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలియజేశారు . ఇందులో రూ.లక్ష రూపాయలు కట్టిన వారికి టీడీపీ నుండి శాశ్వత సభ్యత్వం అందిస్తుందని, ఈ నేపథ్యంలో నంద్యాల వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు రికార్డు స్థాయిలో నిర్వహించాలని కోరారు . కేవలం రూ.100తో పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద బీమా రూ.5 లక్షలు అమలు కానుందని,గతంలో ప్రమాద బీమా రూ.2లక్షలు ఉండగా దాన్ని రూ.5లక్షలకు పెంచామన్నారు . సభ్యత్వం కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చనిపోయిన రోజే అంత్యక్రియలకు రూ.10,000 అందించబడుతుందని, వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం తెలుగుదేశం పార్టీ సాయం అందిస్తుందని తెలియజేశారు. మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్ లక్ష రూపాయల సభ్యత్వాన్ని తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు , మార్క్ఫెడ్ సభ్యులు తులసి రెడ్డి , డాక్టర్ రవి కృష్ణ , వాకా వరప్రసాద్ మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ ఒక పొలిటికల్ యూనివర్సిటీ

అమరావతి, అక్టోబర్ 26 ఆంధ్ర ప్రగతి :

కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చేలా వైసీపీ నేతలు కుట్ర పన్నుతున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానంలోకి వైసీపీ నేతలు చొరబడ్డారని విమర్శించారు. ఎక్కడ ఇసుక దందా జరుగుతున్నా తిరుగుబాటు చేయండి, తాను అండగా ఉంటానని స్పష్టం చేశారు. మద్యం ఎమ్మార్పీ ధరపై ఒక్క రూపాయి కూడా ఎక్కువ చెల్లించవద్దని మందుబాబులను కోరారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో సీఎం చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీపై, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జీఎస్టీతో కలిపి రూ.97 లు అయ్యే సినరేజ్ ఛార్జికి రూ.35లకే టెండర్ వేస్తామంటూ వైసీపీ నేతలు వచ్చారని అన్నారు. ఇసుక కొరత సృష్టించి బ్లాక్‌మార్కెటింగ్ చేసి తమ ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలనే అతి తక్కువ ధరకు టెండర్లు వేశారని చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా, ఉచిత ఇసుక స్ఫూర్తి దెబ్బతినకూడదనే సినరేజ్ ఛార్జీలు, జీఎస్టీ కూడా ఎత్తి వేశామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.నేను 1995 సీఎంనే.. కానీ 2014 సీఎంను కాదు. ఈసారి ఖచ్చితంగా రాజకీయ పరిపాలనే చేస్తా. విశ్వసనీయతను నిలబెట్టుకుంటూ రాజకీయ ముసుగులో తప్పు చేసిన వారిని ఉపేక్షించేది లేదు. ముఖ్యమంత్రి అయ్యాక పార్టీ వ్యవహారాలు పట్టించుకోవట్లేదని కేడర్ నుంచి వస్తున్న విమర్శలు అర్థం చేసుకోగలను. జగన్ చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ రూ.10లక్షల కోట్లకు పైగా అప్పు భారం మోస్తున్నామనే విషయం గ్రహించాలి. మనం ఓ విషవలయంలో ఉన్నామని గుర్తించాలి. దీనిని పరిష్కరించేందుకు కొంత సమయం అవసరం. ఇప్పటికే చాలా వ్యవస్థలను గాడిలో పెట్టాం. మొన్నటి ఎన్నికల్లో రాక్షసుడితో యుద్ధం చేశాం. వైసీపీ నేతల వల్ల నష్టపోయిన కార్యకర్తలను ఆదుకుంటూనే, ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నెరవేర్చాలి. జగన్ ప్రభుత్వం కక్షపూరితంగా పెట్టిన తప్పుడు కేసులకు చట్ట పద్ధతిలోనే పరిష్కరిస్తా. ఎవ్వరూ తొందరపడొద్దు. ఎక్కువ అంచనాలు పెట్టేసుకుని ఎవ్వరూ నిరుత్సాహపడొద్దు. రాజకీయాల్లో ఎన్ని మార్పులు, సంస్కరణలు వచ్చినా, మూల సిద్ధాంతం ప్రజాసేవని మరవద్దని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అనేక మంది నాయకులను తయారు చేసిన పార్టీ తెదేపా అని ఆ పార్టీ చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన మంగళగిరిలో ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. రాజకీయ విశ్వవిద్యాలయం తెలుగు దేశం పార్టీ. నేటి తరం చాలా మంది తెలుగు రాజకీయ నాయకుల మూలాలు తెదేపాలోనే ఉన్నాయి. రాజకీయ కార్యకర్తల కోసం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. కార్యకర్తలను నాయకులుగా తయారు చేసేందుకు అనునిత్యం పనిచేస్తున్నాం. వారి సంక్షేమం కోసం ముందుకెళ్లాం. రాజకీయ కక్షలకు బలైన సంఘటనలు చాలా చూశాం. అనేక కారణాలతో కార్యకర్తలు చనిపోయారు. వారి కుటుంబాలను ఆదుకుంటున్నాం అని అన్నారు. తెదేపా పనైపోయిందన్న వాళ్ల పనైపోయింది. పార్టీయే శాశ్వతం. తెదేపాకు ముందు.. ఆ తర్వాత అన్నట్లు తెలుగుజాతికి గుర్తింపు వచ్చింది. కార్యకర్తల మనోభావాలు గౌరవించే పార్టీ తెదేపా. సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ప్రమాద బీమా పెట్టిన పార్టీ ఇది. జాతీయ స్థాయిలో తెదేపా పోషించిన కీలకపాత్రలు మరే పార్టీకి సాధ్యం కాలేదన్నారు. రాజకీయ ముసుగులో తప్పు చేసిన వారిని ఉపేక్షించేది లేదు. క్యాడర్ నుంచి వస్తున్న విమర్శలను అర్థం చేసుకోగలను. అని చంద్రబాబు అన్నారు.

# విప్లవం సృష్టిద్దాం! ఏపీకి పెట్టుబడులతో రండి

## : ఇన్వేస్టర్లకు నారా లోకేష్ పిలుపు




అమరావతి, అక్టోబర్ 26 ఆంధ్ర ప్రగతి :

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని, టెక్నాలజీ రంగంలో నవీన పోకడలతో ముందుకు వెళ్తున్నామని మంత్రి లోకేష్ అన్నారు. ఏఐతో ఫ్యూచర్‌లో ఎన్నో అవకాశాలున్నాయని, విప్లవం సృష్టిద్దాం.. పెట్టుబడులతో తరలిరావాలని ఎన్ఆర్ఐలకు పిలుపునిచ్చారు. వై2కే బూమ్ నేపథ్యంలో హైదరాబాద్, బెంగుళూరు నగరాల్లో ఐటీ శరవేగంగా అభివృద్ధి చెందిందని, ప్రస్తుతం ట్రెండింగ్‌లోని ఏఐ అవకాశాలను అందిపుచ్చుకుని ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి సాధించబోతోందని మంత్రి నారా లోకేష్ అన్నారు. అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో పారిశ్రామికవేత్తలతో శనివారం భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అనుకూలతలు, ప్రభుత్వం అమలు చేస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను వివరించారు. భారత్ లో రాబోయే పాతికేళ్లలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకోబోతున్నాయని, పరిపాలనలో ఏఐ వినియోగంతో ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలను అందించటానికి తాము కృషిచేస్తున్నట్లు తెలిపారు.


నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నేతృత్వంలో యువ నాయకత్వం చురుగ్గా పనిచేస్తోందని, మంత్రివర్గంలో 17 మంది కొత్తవారే ఉన్నారని మంత్రి లోకేష్ తెలిపారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో మ్యాన్యుఫ్యాక్చరింగ్, రెన్యువబుల్ ఎనర్జీ, బయో ఎనర్జీ, ఆక్వా, పెట్రో కెమికల్ రంగాల్లో పెట్టుబడులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధితో పేదరిక నిర్మూలనకు విజనరీ సీఎం చంద్రబాబు సరికొత్త పీ %-%ఫోర్ విధానానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఏపీ సమగ్రాభివృద్ధికి ప్రతి వంద రోజులకు లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామని చెప్పారు.

పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యతతో కూడిన మానవ వనరులను అందించడానికి, తద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు విద్యారంగంలో కూడా సంస్కరణలకు శ్రీకారం చుట్టామని మంత్రి లోకేష్ చెప్పారు. నవీన ఆవిష్కరణల కోసం విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకు ప్రాధాన్యతనిస్తూ రీసెర్చి సెంట్రిక్‌గా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ కు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా కేజీ టు పీజీ పాఠ్యాంశాల్లో మార్పులు చేయనున్నట్లు పేర్కొన్నారు. పారిశ్రామివేత్త ప్రవీణ్ అక్కిరాజు నేతృత్వంలో ఈ సమావేశం జరిగింది. పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో నగరానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు అక్కడి తెలుగు ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు ఘన స్వాగతం పలికారు. భారత దేశ ఐటీ రంగంలో హైదరాబాద్ హైటెక్ సిటీ పేరు చెప్పగానే చంద్రబాబు గుర్తుకు వస్తారు. 2000 సంవత్సరంలోనే విజన్ 2020 పేరుతో ఐటీ రంగం సాధించబోయే అభివృద్ధిని అంచనా వేసిన విజనరీ లీడర్ చంద్రబాబు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్న ఐటీ శాఖా మంత్రి లోకేష్ 2047 నాటికి వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ సాధనకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. శాన్ ఫ్రాన్సిస్కో విమానాశ్రయంలో మంత్రి లోకేష్ కి స్వాగతం పలికేందుకు టీడీపీ ఎన్నారై నేతలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఏపీలో ఎన్డీఏ కూటమి 'అఖండ' విజయం సాధించిన తర్వాత తొలిసారిగా లోకేష్ అమెరికాలో పర్యటిస్తున్నారు. అక్టోబర్ 25 నుంచి నవంబర్ 1వ తేదీ వరకు లోకేష్ అమెరికాలో పర్యటించనున్నారు. ఈనెల 29న లాస్ వేగాస్ నగరంలో జరగనున్న ఐటీ సర్వీస్ సినర్జీ' 9వ సదస్సుకు హాజరు కానున్నారు. 31న అట్లాంటాలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఏర్పాటుచేసిన అన్న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు.

# టిడిపి పార్టీ సభ్యత్వం ఆత్మగౌరవానికి ప్రతీక.!

## -నంద్యాలలో అట్టహాసంగా ప్రారంభమైన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం.





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 26: టీడీపీ సభ్యత్వం ఆత్మగౌరవానికి, ఆత్మవిశ్వాసానికి ప్రతీక అని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ అన్నారు. నంద్యాల టౌన్ లో 24 వ వార్డ్ టిడిపి ఇంచార్జ్ సాయిరాం రాయల్ , జ్యోతి రాయల్ మరియు నడిగడ్డ ఇక్బాల్ ఆధ్వర్యంలో మొదటిసారిగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు , మార్క్ఫెడ్ మెంబర్ తులసి రెడ్డి శనివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వానికి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న ఎన్టీఆర్ ఆనాడే బీజం వేశారని తెలిపారు. అదే స్ఫూర్తితో, అన్నఆశయ సాధన కోసం అభివృద్ధి ప్రధాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుకు వెళ్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ప్రతి రెండేళ్లకు ఒకసారి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటోందని వివరించారు. గతంలో రూ. రెండు లక్షలు ఉన్న బీమా ప్రస్తుతం 5 లక్షలకు పెంచారని వివరించారు. పార్టీ సభ్యత్వం ద్వారా ఆర్థిక భరోసాకు, భవిష్యత్ భరోసా నారా లోకేష్ బాబు కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా ఎన్నో ఆర్థిక, విద్యా, ఆరోగ్య భరోసా కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ నెల 26న రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని చెప్పారు. పార్టీ సభ్యత్వం కార్యక్రమంలో అన్ని వర్గాల వారు సభ్యత్వం తీసుకొని టీడీపీ మరింత బలోపేతం చేయడానికి, పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ముందు తీసుకెళ్లడానికి, రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెందే విధంగా సహకరించాలని కోరారు. నంద్యాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ నాగార్జున, మాజీ కౌన్సిలర్లు శివశంకర్ యాదవ్ జేపీ , బ్యాంకు తిమ్మయ్య అనుపూరి ఈశ్వర్ , సుధాకర్ గుల్లి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థిని జీవన శ్రీ.కి గోల్డ్ మెడల్ ప్రధానం.!

## -రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో ప్రతిభ చాటిన గిరిజన విద్యార్థిని జీవన శ్రీ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 26: ఎన్నో అడ్డంకులను, ఆటుపోట్లను ఎదుర్కొని ఫెన్సింగ్ క్రీడలో రాణించేందుకు ప్రతిభ కనబరిచేందుకు కమిటీ మెంబర్లు అవకాశం ఇవ్వకపోవడంతో దేవుడిలా గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్ సంబంధిత అధికారులతో మాట్లాడి క్రీడాలో రాణించేందుకు చక్కటి అవకాశం కల్పించారు వారి చొరవతోనే నాకు గోల్డ్ మెడల్ రాష్ట్రంలో అరుదైన గౌరవం దక్కింది వారికి ఎప్పుడు రుణపడి ఉంటాను. విద్యార్థిని జీవన శ్రీ బాయి మరియు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నంద్యాల జిల్లా ఇండోర్ స్టేడియంలో జరిగిన ఫెన్సింగ్ పోటీల్లో శ్రీ సంకల్ప పాఠశాలకు చెందిన బి జీవన శ్రీ బాయి గిరిజన విద్యార్థిని గోల్డ్ మెడల్ ప్రధానం దక్కిందని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ హర్షం వ్యక్తం చేశారు.గత కొన్ని రోజులు నుండి నంద్యాలలో రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలు నిర్వహిస్తున్నారు. అందులో సంకల్ప పాఠశాల కు చెందిన గిరిజన బాలిక బి జీవన శ్రీ పాల్గొనింది అయితే ప్రతిభ చాటేందుకు విద్యార్థిని ఎంతో ఉత్సాహంతో స్టేడియంలో అడుగు పెట్టినప్పటి నుండి అడ్డంకులు ఆటుపోట్లు ఎదుర్కొని కమిటీ మెంబర్లు, సెలక్షన్ కమిటీ వారు నిరాకరించారు ఏమి చేయాలో అర్థం కాని దిక్కు తోచని స్థితిలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ కు , రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్ కు సంప్రదించారు. వారి వెంటనే అక్కడున్న కమిటీ మెంబర్లను కలిసి గిరిజన బాలికను ఎందుకు క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు నిరాకరించారని నిలదీశారు అక్కడి నుండే వెంటనే రాష్ట్ర డైరెక్టర్ ను కలిసి గిరిజన విద్యార్థిని ఫెన్సింగ్ క్రీడల్లో ఎందుకు నిరాకరించాలని ప్రశ్నించారు. జరిగిన విషయం గురించి వారు సార్ దృష్టికి తీసుకెళ్లారు వెంటనే ప్రతిభవంతురాలైన గిరిజన బాలికను ఆట పోటీల్లో పాల్గొనేందుకు అనుమతించారు. వారు కసితో ఇవాళ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ మరియు టీం లెవెల్ లో కూడా మెడల్ సాధించారు. ఇది యావత్ గిరిజన జాతికే గర్వించదగ్గ విషయం. ఎందుకంటే ఎంతో వందల మంది విద్యార్థిని లో మధ్య మన గిరిజన ఆణిముత్యం ఇవాళ రాష్ట్రానికే పేరు తీసుకొచ్చింది. నాకు ఈ చక్కటి అవకాశం కల్పించిన జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్ రవి నాయక్ తో మెడల్ వేసుకుని వారితో ఫోటో దిగాలని నా ఆశ అంటూ గిరిజనుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నాయకులతో వారి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ పట్టించుకోవడం నా అదృష్టమంటూ విద్యార్థిని మరియు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. గోల్డ్ మెడల్ ప్రతిభ చాటిన విద్యార్థినితో నేరుగా రాజు నాయక్ మరియు రవి నాయక్ లు వెళ్లి ఆ విద్యార్థినికి అభివాదం తెలిపారు. ఏ కష్టం వచ్చినా ఏ సమస్య ఉన్న జిపిఎస్ మన జాతి కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# సుబ్బారెడ్డి... జగన్ మోచేతి నీళ్లు తాగే వ్యక్తి

అమరావతి, అక్టోబర్ 26 ఆంధ్ర ప్రగతి :

జగన్-షర్మిల ఆస్తుల వివాదంపై వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ... టీడీపీ కుట్రలో షర్మిల పావుగా మారిందని అనడం తెలిసిందే. జగన్ కు సంబంధించిన ఆస్తుల్లో షర్మిలకు కూడా వాటాలు ఉన్నది నిజమే అయితే, ఈడీ షర్మిలపై కూడా కేసులు పెట్టేది కదా... అని వైవీ వ్యాఖ్యానించారు. సరస్వతి సిమెంట్స్ ఆస్తులు ఈడీ అటాచ్ మెంట్ లో ఉన్నాయని, అలాంటి ఆస్తుల కోసం షర్మిల పోరాడుతున్నారా? అని ప్రశ్నించారు. ఆస్తుల విషయంలో ఇప్పటివరకు జగన్ ఒక్కరే జైలుకెళ్లారని, మరి ఆ ఆస్తులపై షర్మిలకు కూడా హక్కు ఉంటే ఆమె కూడా జైలుకు వెళ్లేవారని వైవీ సుబ్బారెడ్డి వివరించారు. వైవీ సుబ్బారెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలపై ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల ప్రెస్ మీట్లో ఘాటుగా స్పందించారు.

"సుబ్బారెడ్డి గారు ఎవరు...? సుబ్బారెడ్డి గారు జగన్ మోచేతి నీళ్లు తాగే వ్యక్తి. జగన్ పదవులు ఇస్తే ఆ పదవులు అనుభవిస్తున్నారు. సుబ్బారెడ్డి కుటుంబం రాజకీయంగానే కాదు, ఆర్థికంగానూ లబ్ధి పొందింది. జగన్ సీఎంగా ఉన్న సమయంలో సుబ్బారెడ్డి, ఆయన కొడుకు ఆర్థికంగా లాభపడ్డారు. మరి సుబ్బారెడ్డి గారు ఇలా కాక ఇంకెలా మాట్లాడతారు? సుబ్బారెడ్డి గారు మాత్రమే కాదు... రేపు విజయసాయిరెడ్డి కూడా ఇలాగే మాట్లాడొచ్చు. ఎందుకంటే, సాయిరెడ్డి కూడా వాళ్ల టీమ్ లోనే ఉన్నారు... వాళ్ల మోచేతి కిందే ఉన్నారు. అందుకే ఆయన మాట్లాడినా ఆశ్చర్యపోనక్కర్లేదు. వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి ఇద్దరూ కూడా జగన్ పక్షాన ఉన్నారని తెలిసి కూడా... నిన్న నేను రాసిన లేఖలో ఆ ఇద్దరి పేర్లను ఎందుకు ప్రస్తావించానంటే... వాళ్లలో ఇంకా ఏమైనా నిజాయతీ మిగిలుందా అని చూశాను. ప్రజలకు, ముఖ్యంగా అమ్మకు కూడా వాళ్ల గురించి తెలియాలి

# శ్రీశైలంలో వాటర్ ఎయిర్ డ్రోమ్..!

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.



ఆంధ్ర ప్రగతి శ్రీశైలం, అక్టోబర్ 26: నవంబర్ మాసం రెండు లేదా మూడో వారంలో సీప్లేన్ ద్వారా ట్రయల్ రన్ నిర్వహించే అవకాశం ఉందని అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం శ్రీశైలంలోని పాతాళ గంగ వద్ద వాటర్ ఎయిర్ డ్రోమ్ ల్యాండ్ అయ్యే బోటింగ్ పాయింట్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నవంబర్ మాసం రెండు లేదా మూడో వారంలో సీప్లేన్ ద్వారా ట్రయల్ రన్ నిర్వహించే అవకాశం ఉందని అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను సూచించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రోప్ వే పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని పర్యాటక రంగ అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ జెట్ ఏర్పాటుతో పాటు ల్యాడర్ కు డెకరేషన్ చేయాలన్నారు. రోప్ వే భవనం, క్యాబిన్, నడకదారుల్లో పారిశుధ్య చర్యలు చేపట్టి పెయింటింగ్ వేసి ఆకర్షణీయమైన రీతిలో తీర్చిదిద్దాలన్నారు. ఆత్మకూరు ఆర్డీఓ ఎం. దాసు, డ్యామ్ ఎస్ఈ రామచంద్రరావు, ఆత్మకూరు, శ్రీశైలం డిఎఫ్ఓలు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, శ్రీశైల దేవస్థానం అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ముగిసిన ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్.జి.ఎఫ్ అండర్ -19 బాల బాలికల ఫెన్సింగ్ సెలక్షన్స్







ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 26: నంద్యాల పట్టణంలోని స్థానిక పద్మావతి నగర్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియంలో ఈరోజు అండర్- 19 బాల & బాలికల ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి ఫెన్సింగ్ సెలక్షన్స్ నిర్వహించబడ్డాయి. కర్నూలు జిల్లా అండర్- 19 నిర్వహక కార్యదర్శి హర్షవర్ధన్ మార్గదర్శకత్వం లో నంద్యాల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఈ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు మరియు నంద్యాల జిల్లాల నుండి క్రీడాకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి.వి.ఈ.వో సునీత హాజరై సెలక్షన్స్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎం ఎన్ వి రాజు ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ గౌరవాధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్ అధ్యక్షులు ఏ.పీ. రెడ్డి, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దండే నాగరాజు, హాజరయ్యారు అనంతరం సాయంత్రం ఉమ్మడి జిల్లా అండర్-19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఫెన్సింగ్ జట్టుకు ఎంపికైన బాల బాలికల వివరాలను నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫెన్సింగ్ డి.ఎస్.ఏ కోచులు మహేష్, లక్ష్మణ్ వ్యాయామ ఉపాధ్యాయులు గోపి కృష్ణ నాయక్, భరత్ రెడ్డి, చంద్ర, సుధాకర్, నాగశేషులు, రామన్న,రత్నకుమార్, కవిత ,సుజాత,పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆళ్లగడ్డలో నగర సంకీర్తన




ఆంధ్ర ప్రగతి రుద్రవరం అక్టోబర్ 26: ఆళ్లగడ్డ పట్టణంలో హరే కృష్ణ ఉత్సవంలో భాగంగా నగర సంకీర్తన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అహోబిలం ఇస్కాన్ హరినగరం ఇన్చార్జి చంద్రకేశవ దాస్ ప్రభు తెలిపారు . శనివారం ఆయన ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం నుండి నగర రహదారి మీదుగా సంకీర్తనలను రష్యా నుండి వచ్చిన కృష్ణ భక్తులచే నాలుగు రోడ్ల కూడలి వరకు వెళ్లి అమ్మవారి శాల వరకు కీర్తనల కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. అనంతరం కార్తిక దీపోత్సవాన్ని, సాయంత్రం దామోదర మాస విశిష్టత మీద ,వరిష్ట వైష్ణవుల ప్రవచనం హాజరైన భక్తుల చేత యశోద దామోదరులకు దామోదరులకు నేతి దీప హారతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. హాజరైన భక్తులకు భోజన వసతిని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు హాజరు కావాలని ఆయన అన్నారు.

# అత్యధిక టీడీపీ సభ్యత్వం చేసిన నాయకులకు నజరానా.!

## -ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 26: నంద్యాల పార్లమెంట్ పరిధిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం చేసిన టీడీపీ నాయకులకు నజరానా ఇవ్వనున్నట్లు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రకటించారు.
శనివారం రాజరెడ్డి ఫంక్షన్ హాల్ లో నంద్యాల నియోజకవర్గం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి టీడీపీ సభ్యత్వం నమోదు చేయించాలని కోరారు. రికార్డ్ స్థాయిలో టీడీపీ సభ్యత్వం లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ఉత్సాహంగా జరుగుతుందని బైరెడ్డి శబరి వివరించారు. బహుళ ప్రయోజనం కలిగే టీడీపీ సభ్యత్వం అందరితో చేయించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు, మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా . కాకరవాడ చిన్న వెంకటస్వామి, కౌన్సిలర్లు ఖండే శ్యాం సుందర్ లాల్, జైనాభి, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్, శ్రీనివాసయాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు వర్ధంశెట్టి రాజారాం, వెంకటరంగయ్య, నరహరి విశ్వనాథ్ రెడ్డి, బొమ్మిరెడ్డి, సంజీవరెడ్డి, గణపం పుల్లారెడ్డి, అజయ్, తదితరులు పాల్గొని టీడీపీ సభ్యత్వం ప్రారంభించారు.

# కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుంది




ఆంధ్ర ప్రగతి బనగానపల్లె, అక్టోబర్ 26: ఇచ్చిన మాటపై ఈ ప్రజా ప్రభుత్వం నిలబడుతోందని, మేనిపెస్టోలో తెలిపిన ప్రతీ హామీ నెరవేర్చేందుకు కృత నిశ్చయంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేస్తున్నామని, త్వరలో ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో.. ఇసుకను పూర్తిగా ప్రజలకు ఉచితంగా ఇవ్వాలన్న గొప్ప నిర్ణయం తీసుకున్నముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్ర పటానికి మంత్రి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో, సూపర్ సిక్స్ లో పెట్టిన పథకాలను ఒక్కొక్కటిగా దశల వారీగా అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజల చేత ఎన్నుకొబడ్డ ప్రభుత్వం.. కూటమికి అత్యధిక మెజార్టీ అందించి.. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ప్రజలు నిలబెట్టారన్నారు. నాడు ఉచిత ఇసుక ఇస్తామని ప్రజలకు ఇచ్చిన హామీకి కట్టుబడి.. నేడు ఇసుకుపై వచ్చే కోట్ల రూపాయుల ఆదాయాన్ని సైతం ప్రభుత్వం వదులుకోవడానికి సిద్ధపడిందన్నారు. నేడు ఉచిత ఇసుకపై ఆధారపడి వివిధ రంగాలకు చెందిన 21 రకాల భవన నిర్మాణ అనుబంధ రంగ కార్మికులు జీవిస్తున్నారు.. నేడు ఎక్కడి నుంచైనా ఉచితంగా ఇసుకను తీసుకువెళ్లే వెసులు బాటు ప్రభుత్వం ప్రజలకు కల్పించిందన్నారు. గ్రామాల్లో రైతులు, ప్రజలు నేడు ట్రాక్టర్ మీద కూడా ఉచితంగా ఇసుక తీసుకపోవచ్చున్నారు.. ఇసుక రీచ్ లలో జీఎస్టీ, సీనరేజీ రాయిల్టీ ఇవన్నీ రద్దు చేసిన ప్రభుత్వం నేడు కేవలం లోడింగ్ కు మాత్రమే ఛార్జ్ వసూలు చేస్తోందన్నారు.. ఇసుక లోడింగ్ ను కూడా స్వంత వాహనం ద్వారా చేసుకునే వారికి ఎటువంటి ఛార్జీలు ఉండకుండా నూతన ఇసుక పాలసీని తీసుకొచ్చామన్నారు.ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీని అమలు చేయడం ద్వారా మౌలిక సదుపాయాల రంగంలోని కార్మికులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల జిల్లాలో ఇసుక రీచ్ లు లేని నేపథ్యంలో ఇసుక డంపింగ్ యార్డ్ లు కూడా త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ డంపింగ్ యార్డ్ ల ద్వారా ప్రజలకు ఉచిత ఇసుక అందిస్తామని, అయితే వీరిపై ట్రాన్స్ పోర్ట్ ఛార్జీలు మాత్రం వసూలు చేయడం జరుగుతుందన్నారు.. ఇది ప్రజా ప్రభుత్వం.. మంచి ప్రభుత్వం కాబట్టి ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలను వారికి కల్పిస్తోందన్నారు. సూపర్ సిక్స్ ను విజయవంతంగా అమలు చేస్తామని, గతంలో 3 వేలు ఉన్న పెన్షన్, రూ. 4 వేలకు పెంచడం జరిగిందన్నారు. వైసీపీ నాయకులు చేతకాని దద్దమ్మలు.. అనేక అవాస్తవమైన ఆరోపణలతో ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రోజు కూడా సాక్షి పత్రికలో పచ్చి అబద్దాలతో వార్తలు రాసే పరిస్థితి.. మేము ఉచిత ఇసుక పాలసీని తీసుకువచ్చి, అమలు చేసే ప్రయత్నం చేస్తోంటే, దానిపై కూడా అవాస్తవాలు ప్రచారం చేస్తూ, ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.. కానీ ప్రజలు అన్ని విషయాలు గమనిస్తారనే విషయం వైసీపీ నేతలు గుర్తించుకోవాలని మంత్రి వైసీపీ నాయకులకు హితవు పలికారు.

# ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**-పోలీసుల విధులు, వారు వాడే ఆయుధాలు, బాధ్యతలు తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోడానికి ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడుతుంది.**

**-పోలీసులు వినియోగించే ఆయుధాలు, పరికరాలు, సాధనాలు, సాంకేతిక ఉపకరణాల గురించి విద్యార్థులకు వివరించిన జిల్లా ఎస్పీ.**






ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 26: పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శనివారం నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పోలీసు ఆయుధాల ప్రదర్శన ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు రాగానే పోలీసు జాగిలం హాని మరియు హ్యాండ్లర్ నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీసులు విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు, వాటి పనితీరు, పరికరాలు, సాంకేతిక సాధనలను గురించి ఎస్పీ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరులను స్మరించుకోవడంతో పాటు సమాజంలో పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పోలీసుల విధులు, వారు వాడే ఆయుధాలు, పరికరాలు, శాంతిభద్రతల నిర్వహణ తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోడానికి ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని, క్రమశిక్షణ అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు అందరూ పోలీస్ శాఖకు సహకరించాలన్నారు.
ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాలో పోలీసులు వాడే 410 డీపీ మస్కట్,7.62 ఎం ఎం బోల్ట్ యాక్షన్ రైఫిల్,7.62ఎం ఎం స్లార్ , 7.62 ఎం ఎం ఏ కె 47 రైఫిల్ ,9 ఎం ఎం కార్బన్ ,9 ఎం ఎం పిస్టల్ ,వి .ఎల్ పిస్టల్ ,16 ఎం ఎం పి పి టి ,ఫెడరల్ గ్యాస్ గన్, టియర్ స్మోక్ గ్రనేడ్స్ ,టియర్ స్మోక్ షెల్ , 303 రఫీల్,ఫైబర్ లాఠీ ,హెల్మెట్ స్టోన్ గార్డ్,బాడీ ప్రొటెక్టోర్,పోలీసు వయర్ లెస్ కమ్యూనికేషన్,ట్రాఫిక్ పోలీసులు వాడే పరికరాలు,హాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టోర్ ,డీప్ సర్చ్ మెటల్ డిటెక్టోర్ డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టోర్ మొదలగు పరికరాలు అవి పనిచేయు విధానం గురించి ఎస్పీ గారు విద్యార్థులకు, ప్రజలకు స్వయంగా వివరించారు.
అనంతరం పోలీస్ జాగిలం హనీ మార్షల్ విన్యాసంలో భాగంగా ముందుగా జిల్లా ఎస్పీ కి పోలీసు జాగిలం హాని మరియు హ్యాండ్లర్ గౌరవ వందనం చేశారు. తర్వాత జాగిలం పేలుడు పదార్థాలు ఉంచిన బాక్సులను గుర్తించాయి. అంతేకాక పోలీసు జాగిలాలు పేలుడు పదార్థాలు మరియు హత్యలు, దొంగతనాలు జరిగిన సందర్భాలలో నిందితులను గుర్తించడం కోసం జాగిలాలు విధులు నిర్వహిస్తాయి.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఏన్ .యుగందర్ బాబు ఆర్మ్డు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు పోలీస్ సిబ్బంది విధ్యార్థిని విధ్యార్థులు పాల్గొన్నారు.

# పంటలసస్యరక్షణ పద్ధతులు పాటించండి

**-సేంద్రియ ఎరువుల వాడితే దిగుబడి సాధ్యం.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 26:** పంటల సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే మరియు సేంద్రియ ఎరువులు ఎక్కువగా వాడితే రైతన్నలకు ఎక్కువ దిగుబడి వస్తుందనిదవినూత్న అగ్రోటిక్ ఎల్ ఎల్ పి వినూత్నఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి మార్కెటింగ్ డెవలప్మెంట్ ప్రతినిధి బిల్లా రాజేష్ యాదవ్, ఏ ఎన్ పి ప్రవీణ్, ఏ ఎస్ ఎం చెన్నకేశవ ,ఎస్ ఓ ఉదయ్ కుమార్ రెడ్డి , ఎఫ్ ఏ కిరణ్ లు అన్నారు. శనివారం అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం కనగుంట పల్లిగ్రామంలో రైతన్నలకు వినూత్న ఆగ్రోటిక్ ఎల్ ఎల్ పి సంస్థ ఆధ్వర్యంలో రైతు సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సేంద్రియ ఎరువుల వాడటం వల్ల వచ్చే అధిక దిగుబడులు వస్తాయన్నారు.అధిక కాంప్లెక్స్ ఎరువులను తగ్గించి సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సాధించాలని సూచించారు. రైతులకు పంటల సాగులో చేపట్టాల్సిన సస్యరక్షణ పద్ధతులు ప్రస్తుత దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారి రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఎంపీ బైరెడ్డి శబరి నాయకత్వంలో టీడీపీ సభ్యత్వంకు విశేష స్పందన

**-అభివృద్ధి, సంక్షేమం టీడీపీ ప్రభుత్వ ధ్యేయం -విజనరీ నేత సీఎం చంద్రబాబు -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 26: తెలుగుదేశం పార్టీకీ పునాది కార్యకర్తలు అని, ప్రతి కార్యకర్త టీడీపీ సభ్యత్వం తీసుకోవాలని, నంద్యాల పార్లమెంట్ లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో అధిక సంఖ్యలో సభ్యత్వం నమోదు చేయించి రికార్డ్ సృష్టిద్దామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు. శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నాయకత్వంలో నంద్యాల పార్లమెంట్ పరిధిలోని నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం టీడీపీ కార్యకర్తల సభ్యత్వ కోసం నందికొట్కూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఇంటిలో, నంద్యాల నియోజకవర్గం కార్యకర్తల సభ్యత్వం కోసం నంద్యాల పట్టణంలోని రాజారెడ్డి ఫంక్షన్ హాల్ లో, పాణ్యం నియోజకవర్గం కార్యకర్తల కోసం కల్లూరు మండలం రూరల్, అర్బన్ కార్యకర్తల కోసం కర్నూలు నగరంలోని కర్నూలు కన్వెక్షన్ సెంటర్ (బైరెడ్డి ఫంక్షన్ హాల్ ) లో టీడీపీ సభ్యత్వ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసి కంప్యూటర్, ల్యాప్ టాప్, సెల్ ఫోన్ ల ద్వారా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకు ఎంపీ బైరెడ్డి శబరి కి కేటాయించిన రెఫరల్ కోడ్ 18504582 కు సభ్యత్వం చేయించేందుకు పోటీపడ్డారు. ఎంపీ శబరి ఏర్పాటు చేసిన టీడీపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు , దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే టీడీపీని ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి తెచ్చారని కొనియాడారు. విజనరీ నేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారద్యంలో టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంను సమానంగా రాష్ట్రంలో ముందుకు తీసుకెళ్లుతున్నారని, ఇది టీడీపీ నాయకులు, కార్యకర్తల సంఘటితంతోనే సాధ్యమౌతోందని అన్నారు.టీడీపీ సభ్యత్వ రుసుము ఎప్పటిలాగే రూ. 100 లు, ఏదైనా అనివార్య కారణాల వల్ల టీడీపీ సభ్యుడు మరణిస్తే మట్టి ఖర్చుల క్రింద పార్టీ వెంటనే రూ. 10 వేలు, రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ ఉంటుందని, పాత వారు సభ్యత్వం రెన్యూవల్ చేసుకోవాలని, కొత్త వారు టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకోవాలని, ఈ సభ్యత్వం 2024-2026 వరకు ఉంటుందని ఎంపీ బైరెడ్డి శబరి వివరించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, మాజీ జడ్ పి టీ సి నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, శ్రీనివాసనాయుడు, వెంకటేశ్వర్లు,
నంద్యాల టీడీపీ నాయకులు నరహరి విశ్వనాథ్ రెడ్డి, అజయ్, కోడూరు సంజీవరెడ్డి, బొమ్మిరెడ్డి, గణపం పుల్లారెడ్డి, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మల్లెల పుల్లారెడ్డి, కల్లూరు శివారెడ్డి, ఈశ్వరయ్య, తదితరులు సభ్యత్వ నమోదులో పాల్గొన్నారు.

## ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 26:** నంద్యాల పట్టణంలో శనివారం ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. నంద్యాల మండలం కానాల గ్రామంలో రైతులు తమ పొలాలకు ఆయకట్టు రోడ్డు వేయించాలని, రైతునగరం, నూనెపల్లె, కానాల గ్రామాల రైతులు నంద్యాల నుంచి జమ్మలమడుగు వరకు 167 %ఖ% జాతీయ రహదారి మంజూరులో గత వైసీపీ ప్రజాప్రతినిధులు, నేతలు వారి రియల్ ఎస్టేట్ భూముల వ్యాపారం వృద్ధి కోసం రైతుల పొలాల్లోకి జాతీయ రహదారి మళ్లించి అన్యాయం చేశారని, న్యాయం జరిగేలా చూడాలని రైతులు కోరడంతో మీ సమస్య ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చేస్తానని ఎంపీ బైరెడ్డి శబరి రైతులకు హామీ ఇచ్చారు. అలాగే నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ముందు రోడ్డును నమ్ముకొని సుమారు 27 కుటుంబాలు జీవనం సాగిస్తున్నామని, ట్రాఫిక్ కు అంతరాయం అంటూ చిరు అంగళ్లు తొలగించారని ఎంపీ శబరికి భాధితులు మొరపెట్టుకోవడంతో జిల్లా ఎస్ పి కి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి భాధితులకు న్యాయం చేయాలని ఎంపీ శబరి కోరగా సోమవారం బాధితులతో మాట్లాడి న్యాయం జరిగేలా చస్తానని జిల్లా ఎస్ పి హామీ ఇచ్చారు. పలు ఉపాధ్యాయ సంఘాల యూనియన్ నాయకులు కూడా వారి సమస్యలు వినతి పత్రాల రూపంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి విన్నవించారు. అలాగే పాణ్యం, బండి ఆత్మకూరు, ఆళ్లగడ్డ, సిరివెళ్ల, గోస్పాడు మండలాల ప్రజలు తమ సమస్యలు వినతి పత్రాల ద్వారా ఎంపీ శబరి కి విన్నవించారు. మీ సమస్యల పరిస్కారం కోసం పనిచేస్తానని ఎంపీ శబరి భరోసా ఇచ్చారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం





ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ అక్టోబర్ 26: నంద్యాల మండలం బిళ్ళలాపురం గ్రామం యందు వరి లోగ్రామీణ విత్తనోత్పత్తి పథకం పై రైతులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు మాట్లాడుతూ.. బిళ్లలాపురం గ్రామంలో వరి పూత మరియు పాలు పోసుకునే దశలో ఉంది.అందువలన రైతులు అందరూ వరి లో కేలీలు గుర్తించి వాటిని తీసేసి నాణ్యమైన వరి విత్తనాలు ఉత్పత్తి చేయవచ్చని అదేవిధంగా కోత సమయంలో మరియు ఆరబెట్టే సమయంలో కూడా ఇతర కేలీలు కలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పడం జరిగింది.విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త రామారెడ్డి మాట్లాడుతూ వరి లో నాణ్యమైన వరి విత్తన ఉత్పత్తిలో జాగ్రత్తలు మరియు పలు సూచనలు మరియు వరి లో కెలీలను ఎ విధంగా గుర్తించాలో రైతులకు తెలియజేయడం జరిగింది. తదుపరి వరి లో ఈ దశలో వచ్చే పలు చీడ పురుగులు మరియు తెగుళ్ల నివారణ చర్యలు గురించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది.

# మునిసిపల్ వాటర్ వర్క్స్ & స్ట్రీట్ లైటింగ్ కార్మికుల స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న ధర్నా



ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 26: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గత ప్రభుత్వ హయంలో ఇచ్చిన హామీలను నిలబెడుతున్న కోరుతూ ఈనెల 28న మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు నంద్యాల మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసాకు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్షణ్, కె మహమ్మద్ గౌస్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి భాస్కరాచారి, కరిముల్లా, వెంకటేశ్వర్ శర్మ లు పాల్గొనడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ గతం వైసీపీ ప్రభుత్వ హయంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి అనంతరం సమ్మెలోకి వెళ్ళిన తర్వాత టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని రకాల సమస్యలు నిర్వహిస్తామని చెప్పి హామీనిచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు హామీలను నెరవేర్చాలని కోరుతూ ఈనెల 28న రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని వెంటనే నంద్యాల మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు ఈ క్రింది సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో నిర్ణయం తీసుకోవాలని నంద్యాల కౌన్సిల్ సమావేశంలో అజెండా పెట్టాలని నంద్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ని కోరడం జరిగింది.నంద్యాల మునిసిపాలిటిలోని వాటర్ వర్క్స్ మరియు స్ట్రీట్ లైటింగ్ కార్మికుల సమస్యలు (1) జి.ఓ.నెం.7, తేది: 17-1-2022 ప్రకారం కనీస విద్యా అర్హత మరియు సీనియారిటి ప్రాతిపదికన అర్హత కలిగిన ఔట్ డోర్ సిబ్బంది అయిన వాటర్ వర్క్స్ %a% స్ట్రీట్ లైటింగ్ కార్మికులకు స్కిల్డ్ మరియు సెమి స్కిల్డ్ వేతనములు చెల్లించాలి.(2) వాటర్ వర్క్స్ విభాగంలో పనిచేస్తున్న వాల్వ్ ఆపరేటర్లందరికి అలవెన్సులు ఇప్పించగలరు.(3) మున్సిపల్ కాంట్రాక్ట్స్/ అవుట్ సోర్సింగ్ కార్మికులందరికి పనిముట్లు మరియు రక్షణ పరికరములు ఇప్పించాలి.(4) మున్సిపల్ ఇంజనీరింగ్ కాంట్రాక్ట్స్/అవుట్ సోర్సింగ్ కార్మికులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలి. (5) జి.తులసీరామ్ మధు, పి.బసవయ్య మరియు పి. రాజశేఖర్ అను చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులలో ఒకరికి కాంట్రాక్ట్స్ ఉద్యోగము ఇప్పించగలరు.

## మధుమణి ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 26: మెదుడు నుండి ముక్కుకు ఏర్పడిన రంధ్రాన్ని ఎండోస్కోపి ద్వారా, ఎటువంటి కోత, కుట్లు లేకుండా సరిచేసిన అరుదైన ఆపరేషన్ మధుమణి ఆసుపత్రిలో నిర్వహించడం జరిగింది. కడప కు చెందిన 32 సంవత్సరాల లక్ష్మీదేవి అనే మహిళా రోగి మెదడుకి ముక్కుకు మధ్యలో ఉన్న ఎముకకు రంధ్రం ఏర్పడి ఎడమవైపు ముక్కు ద్వారా మెదడులో ఉండే సి.ఎస్.ఎఫ్. అనే ద్రవం ధారగా కారుతూ, భవిష్యత్తులో మెదడుకు ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉండడంతో శస్త్ర చికిత్స నిర్వహించారు. ఈ పరిస్థితిని సిఎస్ఎఫ్ రైనోరియా అంటారు. నగరాలలోని కార్పొరేట్ ఆసుపత్రిలో నిర్వహించే ఈ శస్త్ర చికిత్సమధుమణి నర్సింగ్ హెూమ్ లో అక్టోబర్ 23వ తేదీన డాక్టర్ మధుసూదనరావు కుమారుడు యువ చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణుడు డాక్టర్ చిత్తలూరు మణిదీప్ విజయవంతంగా పూర్తి చేశారు. చెవి ముక్కు గొంతు వైద్యులు డాక్టర్ రోహిత్ సహకరించగా,డాక్టర్ మాధవి జనరల్ అనస్థీషియా మత్తుమందు ఇవ్వడం జరిగింది. ఖరీదైన, అత్యాధునిక లేజర్, కోబ్లేటర్, డిబ్రిడర్, ఎండోస్కోప్ వంటి పరికరాలు ఉపయోగించి శస్త్ర చికిత్స నిర్వహించారు నగరాలకు దీటుగా నంద్యాలలో చెవి ముక్కు గొంతు రంగంలో కార్పొరేట్ స్థాయిలో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు నంద్యాలలో మధుమణి నర్సింగ్ హెూమ్ లో తక్కువ ఖర్చుతో చేస్తున్న వైద్య బృందాన్ని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయభాస్కర రెడ్డి,నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ వసుధ రాణి ,డాక్టర్ పనిల్ వైద్య బృందాన్ని అభినందించారు.

# మున్సిపల్ స్థలాలు కాపాడే బాధ్యత ఎవరిది.?

## అధికారుల దా.? ప్రజా ప్రతినిధులదా.? -ప్రభుత్వ ఆస్తులు కాపాడుటకు ఉద్యమిస్తాం

**-అఖిల పక్ష, రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశంలో నేతల డిమాండ్**






ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 26: మున్సిపల్ స్థలాలు కాపాడే బాధ్యత ఎవరిది..?అధికారంలో ఉన్న ప్రజా ప్రతినిధులదా...అధికారులదా..? ప్రభుత్వ ఆస్తుల కాపాడకపోవడానికి ఉద్యమిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవడానికి ఉద్యమిస్తామని ఆయన పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని మున్సిపల్, ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవాలంటూ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక స్వామిరెడ్డి భవన్ లో సిపిఐ పట్టణ కార్యదర్శి కె. ప్రసాద్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని రాజకీయ, ప్రజా సంఘాలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లా అయిన తరువాత చుట్టు పక్కల భూములకు విలువలు పెరిగాయని, పట్టణంలో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ, మున్సిపల్ స్థలాలను ఏ పార్టీ అధికారంలో ఉంటే వారి అనుచరులతో ప్రభుత్వ స్థలాలను గుర్తించి కబ్జాలు చేయించి ఆస్తుల మీద వ్యాపారాలు చేస్తున్నారని, ప్రభుత్వ ఆస్తులను కబ్జాలు చేసిన వారు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ నాయకుల అండ చూసుకుంటున్నారని ఆరోపించారు. పట్టణంలోని ఎస్బిఐ కాలనీ, నూనెపల్లె, ఎన్జీవోస్ కాలనీ అనేక ప్రాంతాలలో ప్రభుత్వ ఆస్తులను ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. ఇల్లు లేని నిరుపేదలకు రెండు సెంట్ల ఇంటి స్థలాలు ఇవ్వడానికి నిరాకరించే పాలకులు వారి అనుచరులకు మాత్రం ఎకరాలకు ఎకరాలు కట్టబెట్టే ప్రయత్నం చూస్తుంటే పాలకులు ఎంతటి దుర్మార్గ చర్యలకు పాల్పడుతున్నారో అర్థమవుతుందన్నారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు మనియార్ ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ అధికారం శాశ్వతం కాదని అధికార పక్షం కానీ, ప్రతిపక్షం కానీ ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించుకోవడం దుర్మార్గమైన చర్య అని, మున్సిపల్ స్థలాలను కాపాడటంలో అధికారపక్షంగా తాము కూడా సిపిఐ పార్టీకి మద్దతిస్తామన్నారు. టిడిపి ఫ్లోర్ లీడర్ మాబువలి మాట్లాడుతూ పట్టణంలో మున్సిపల్ ఆస్తులు వందల కోట్ల రూపాయల విలువైన ఆస్తులు ఉన్నాయి. నేను గత మూడు సంవత్సరముల నుండి మున్సిపల్ స్థలాలు అక్రమానికి గురైన వాటి గురించి పోరాడుతూనే ఉన్నానని, పట్టణంలో ఎన్జీవోస్ కాలనీ, గుడ్ షెఫర్డ్ స్కూల్, ఎస్బిఐ కాలనీ ప్రాంతాలలో ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతమయ్యాయని పేర్కొన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉపయోగించాలి తప్ప ఏ పార్టీ అధికారంలో ఉంటే వారి అనుచరులకు ప్రభుత్వ ఆస్తులను ధారాదత్తం చేయడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ ఆస్తులను కబ్జాలు చేస్తున్న వారి మీద కేసులు నమోదు చేసి శిక్షలు పడే విధంగా చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్తులను ఏ పార్టీ అధికారంలో ఉంటే వారు ఆక్రమించుకుంటూ ఉంటే ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారని నిలదీశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న ఇంకా ప్రభుత్వ ఆస్తులను ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారు వారి అనుచరులు ఆక్రమించుకోవడం చూస్తుంటే పాలకుల చిత్తశుద్ధి లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి. సోమన్న మాట్లాడుతూ రాజకీయ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట చెప్పడం అలవాటైపోయిందన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవడం ప్రజలను భాగస్వాములుగా చేసుకొని కాపాడుకోవడం బాధ్యతగా చేయాలన్నారు.జమాతే ఇస్లాం హింద్ అధ్యక్షుడు అబ్దుల్ సమద్ మాట్లాడుతూ ఎస్బిఐ కాలనీలో ఉన్న ప్రభుత్వ స్థలాలను ప్లాట్లుగా వేసి అమ్మడం జరిగిందన్నారు. ఇంతవరకు ఆ ఆస్తులను వారి నుండి వెనక్కి తీసుకోవడం జరగలేదన్నారు. ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. నంద్యాల టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతలయ్య మాట్లాడుతూ పట్టణంలోని చామకాలువ ప్రాంతం కబ్జాకు గురి కావడం విలువైన ప్రభుత్వ ఆస్తులు కబ్జాలకు గురి కావడం చాలా దారుణం అన్నారు. గతంలో నంద్యాల ఎమ్మెల్యేగా పని చేసిన వ్యక్తి కొన్ని రికార్డులను తమ దగ్గర ఉంచుకొని విలువైన ప్రభుత్వ మున్సిపల్ స్థలాలను ఆక్రమించుకోవడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి 4 నెలలు గడుస్తున్న విలువైన ప్రభుత్వ, మున్సిపల్, వక్ఫ్ బోర్డు స్థలాలను కాపాడటంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాద్, సేవాదళ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మస్తాన్, సిపిఐ (ఎంఎల్) పట్టణ అధ్యక్షుడు చౌడప్ప, నంద్యాల ముస్లిం జేఏసీ గౌరవాధ్యక్షులు ఎస్ మహమ్మద్ అబ్బాస్, అఖిల భారత రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్, పిడిఎస్ యు రాంబాబు, సిపిఐ నాయకులు మున్ని పట్టణ సిపిఐ శాఖ కార్యదర్శిగా సాల మద్దిలేటి మద్దయ్య హుస్సేన్ పిఎం రమేష్ ఈశ్వర్ కలాం పి ప్రసాద్ భాష తదితరులు పాల్గొన్నారు.